MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 11-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో...

# కాంగ్రెస్ విజయం తథ్యం

## ఖమ్మం జిల్లా అంటేనే.. కాంగ్రెస్ కంచుకోట

o నవంబర్ 6లోగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి కావాలి

o మండలాన్ని యూనిట్‌గా తీసుకొని విస్తృతం చేయాలి o తొలి ప్రాధాన్య ఓటుతోనే సర్వోత్తమ్‌రెడ్డి గెలుపు ఖాయం

o త్వరలో మరో 14 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు

**ఖమ్మం - నల్లగొండ - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి విజయం నల్లేరు మీద నడకేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తొలి ప్రాధాన్య ఓటుతోనే భారీ మెజారిటీ సాధించేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మంలోని ఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామసహాయం
ర ఘు ు రాం
రెడ్డి, అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

### త్వరలో మరో 14 వేల ఉద్యోగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 75 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మరో 14 వేల పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా పెండింగ్ బకాయిలను చెల్లించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్ని

మిగతా 2లో

# నేటి నుంచి దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- గ్రామాల మండపాల్లో ఏర్పాట్లు పూర్తి.ముస్తాబైన మండపాలు
- మూసిబడ్డు సింగారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
- తొమ్మిది రోజుల పాటు మండపాల వద్ద నిత్య భజనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలు

7లో






# బస్సు కిందపడి నవ వధువు మృతి

**చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో ఘటన**

మలక్‌పేట, అక్టోబర్ 10: వాహనం అదుపుతప్పి.. బస్సు కిందపడి నవవధువు మృతిచెందిన ఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్‌కు చెందిన లావణ్య(25)కు శ్రీకాంత్‌తో ఆగస్టు 30న వివాహమైంది. శనివారం మధ్యాహ్నం దంపతులిద్దరూ కలిసి ద్విచక్రవాహనంపై చాదర్‌ఘాట్ వైపు బయలుదేరారు. మార్గమధ్యలో అక్బర్‌బాగ్ డిమార్ట్ వద్ద వారు వెళ్తున్న వాహనం స్కిడ్ అయింది. ఈ క్రమంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. అంతలో అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక చక్రం కింద లావణ్య పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. కండ్లేదుటే భార్య చనిపోవడంతో భర్త శ్రీకాంత్ గుండెలవిసేలా రోదించాడు. చాదర్‌ఘాట్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కాసాని బ్రహ్మమురారీ తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో... కాంగ్రెస్ విజయం తథ్యం



వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు.

**నవంబరు 6లోగా ఓటరు నమోదు**

ఎన్నికల్లో విజయం సాధించేందుకు పట్టభద్రుల ఓటరు నమోదు కీలకమని పొంగులేటి పేర్కొన్నారు. నవంబరు 6లోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పట్టభద్రుల సహకారంతో గ్రామగ్రామాన ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదును విస్తృతంగా చేపట్టాలన్నారు. జెన్ జీ తరం వేగంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి 95 శాతం పోలింగ్ సాధించేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు.

**విపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టాలి**

రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి కుటుంబానికి నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉందని మంత్రి తెలిపారు. తమ అభ్యర్థిపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ సానుభూతి ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. పట్టభద్రులు ఇలాంటి ప్రచారాలను గమనించాలని కోరారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని, పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యూహాత్మకంగా పనిచేసి అభ్యర్థికి అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

**పలువురు నేతల హాజరు**

ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కామేశ్వరాలయ పునరుద్ధరణ కోసం ప్లేట్ లోడ్ పరీక్షలు





**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 10:** యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రమైన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం పరిధిలోని కామేశ్వరాలయం పునరుద్ధరణ కోసం శనివారం పురవస్తు శాఖ అధికారుల బృందం ప్లేట్ లోడ్ పరీక్షలు నిర్వహించింది. హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన భారత పురావస్తు శాఖ సాంకేతిక బృందం, ఎంటీఎల్ఎస్ (మీూా) ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) మరియు ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన ప్రముఖ రిటైర్డ్ జియోటెక్నికల్ నిపుణుల భాగస్వామ్యంతో జియోటెక్నికల్ పరిశోధనలు నిర్వహించింది. పాలంపేటలోని రామప్ప దేవాలయంలో ఉన్న కామేశ్వరాలయానికి సంబంధించి, తొలగించిన నిర్మాణ భాగాలను తిరిగి అమర్చడం కోసం, మెరుగుపరిచిన, స్థిరీకరించిన భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి ఇటీవల పూర్తయిన పునాది ప్రాంతంలో ఈ పరిశోధనలు జరిపారు. ఇందులో భాగంగా ఐఎస్ కోడ్ ప్రమాణాలు (ఙూ జశీఎవ క్షుఅఝతీఎం) 1888 మరియు 2720 ప్రకారం ప్లేట్ లోడ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు నిర్దేశిత కోన్ల నుండి చెదరని మట్టి నమూనాలను (undisturbed soil samples) సేకరించారు. రూ. 2.89 కోట్ల వ్యయంతో భారత పురావస్తు శాఖ ఇటీవల ఈ పునాది పనులను పూర్తి చేసింది. కామేశ్వరాలయం యొక్క పైనిర్మాణాన్ని తిరిగి నిర్మించడానికి రూ. 6.89 కోట్ల విలువైన టెండర్ల ఆమోద ప్రక్రియ ప్రస్తుతం పరిశీలనలో ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యులు, నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు, డీఈ కృష్ణ చైతన్య, సీఏలు మల్లేష్, అజిత్, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# శంకర్‌పల్లిలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు. మహిళల ఆటపాటలతో పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని మహిళలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

# దేవర చెరువు కట్టపై బతుకమ్మ గట్టు ఏర్పాటు

**మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి ప్రత్యేక చొరవ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు, ఆడపడుచులు వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు కడ్తాల్ గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని దేవర చెరువు కట్టపై ముగ్గులు వేసి, బతుకమ్మలు పేర్చేందుకు అనువుగా బతుకమ్మ గట్టును సిద్ధం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం తమ బాధ్యత అని సర్పంచ్ బిక్షపతి పేర్కొన్నారు. దేవర చెరువు కట్టపై బతుకమ్మ గట్టును సిద్ధం చేయడంతో మహిళలు, గ్రామ ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు



## బతుకమ్మ సంబరాలకు వెల్దండ ముస్తాబు..

**మహిళలకు ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ కుంటను సిద్ధం చేసిన సర్పంచ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకునేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చొరవతో బోయబండ సమీపంలోని బతుకమ్మ కుంటకు కొత్త శోభ తీసుకొచ్చారు. బతుకమ్మ కుంటలో నీరు లేకపోవడంతో మహిళలు పండుగ వేడుకలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో కుంటను చదును చేయించి, పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం బోరు మోటారు ద్వారా కుంటలోకి నీటిని నింపించి, మహిళలు బతుకమ్మలు ఆడేందుకు అనువుగా ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు ఒకచోట చేరి బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు వీలుగా కుంటను సిద్ధం చేశారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పండుగల నిర్వహణకు అవసరమైన సదుపాయాల కల్పనలో సర్పంచ్ చూపిన చొరవను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుద్దటి క్రిస్టల్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, గజిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో మెరుపు ధర్నా ఫలితం..

**వలిగొండ రోడ్డు జంక్షన్ మార్గం పునరుద్ధరణ!**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:**-యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రజా సమస్యపై చేసిన పోరాటానికి సానుకూల స్పందన లభించింది. చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్డు జంక్షన్ వద్ద ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చెరుకు శివకుమార్ గౌడ్ స్థానిక ప్రజలతో కలిసి గత రాత్రి మెరుపు ధర్నా నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, అధికారులు స్పందించి రోడ్డు మార్గం పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి ముందుకు వచ్చి, సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాడటం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా రోడ్డు మార్గం పునరుద్ధరణకు స్పందించి సహకరించిన సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రతి ఒక్కరికీ చెరుకు శివకుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఐక్యతే బలం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం! అని నినాదం ఇచ్చారు



# దేవి శరన్నవరాత్రి ఉత్సవ కరపత్రాలు విడుదల

చందూరు....మార్కండేశ్వర ఆలయంలో ఈనెల 11 నుంచి 20 వరకు జరుగు శ్రీ రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సావాలకు సంభందించిన కరపత్రాలను ఆలయంలో శనివారం ఆవిష్కరించారు. నిత్యం అమ్మవారికి చందూరులో నేసిన ఇక్కత్ చీరలు అలంకరించడం ఇక్కడి ప్రత్యేకత. అన్న ప్రసాద వితరణ దాత చెరిపల్లి భిక్షమయ్య-శోభ దంపతులు, వారి కుమార్తె డా. హరిణి. నవరాత్రిలలో కంకణదధారులకు అన్నప్రసాద దాత కర్నాటి విద్యాసాగర్-కరుణశ్రీ, నిత్య పులిహోర సమర్పణ జులూరు కృష్ణయ్య-పద్మ, ఇక్కత్ చీరల దాతలు గంజి యాదగిరి-యశోద,జులూరు ఆంజనేయులు-పద్మ, జులూరు శ్రీనివాసులు-సునీత, చిలుకూరి శ్రీనివాసులు-రాధిక, పగిడిమర్రి శ్రీనివాసులు-జయలక్ష్మి, చిలుకూరి నర్సింహ్మా-లక్ష్మమ్మ, చెరపల్లి అంజయ్య-యాదమ్మ, కలిమికొండ మహేష్-గిరిజ, పద్మావతి హాండ్లూమ్స్(యేశాల హరీష్.నవరాత్రిలలో నిత్యపూల దండల దాతలు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, అర్చక దాత పాల్వాయి స్రవంతిరెడ్డి,హోమ సామగ్రి దాత కోడి వెంకటేశం-కళమ్మ, పూజా సామాగ్రి దాత జులూరు శేఖర్-వరలక్ష్మి, అమ్మవారికి నిత్య లడ్డూల దాతలు ఏలె శ్రీనివాసులు, కోడి శివశంకర్ వస్తురూపేణ దాతలు కటకం రమేష్, ఏలె శ్రీనివాసులు, జులూరు వెంకటే0శం, పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులు ఉత్సవ కమిటీ వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. అలాగే అమ్మవారి చీరల వేలం పాటలో ఆసక్తి గల భక్తులు తమ పేరును ఫోన్ నెం. 9985041123, 8885440002, 9885751117, 8142246328లకు



సంప్రదించాలని తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారులు కోడి గిరిబాబు, అధ్యక్షకార్యదర్శులు గుర్రం భిక్షమయ్య, గంజి శ్రీను, ట్రస్ట్ ఛైర్మన్ కోమటి వీరేశం, కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్న, ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్ , చెరుపల్లి అంజయ్య, గంజి యాదగిరి, కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకన్న, గంజి వెంకటేశం, సీఏఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి గంజి అశోక్, కోశాధికారి కోమటి ఓంకారం, డైరెక్టర్లు ఏలె శ్రీనివాసులు, జులూరు వెంకటేశం, తిరందాసు నర్సింహా, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, రాపోలు సత్తయ్య, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపతి?ల వెంకటేశం, చెరుపల్లి భిక్షమయ్య, ఏలె శ్రీనివాసులు, రావిరాల నగేష్(బోర్ బండి). శివశంకర్, కర్నాటి రవినేతతదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పైన, పొలిటి బ్యూరో సభ్యులపైన, జాతీయ నాయకుల పైన, ప్రజలపైన ఢిల్లీ పోలీసులు విస్తృతంగా సాగించిన అణచివేతను, అక్రమ అరెస్టులను సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ , బట్టుపల్లి అనురాధ తెలిపారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేసినారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిరసన కారుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహా, అనురాధ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి, ఇతర ఎన్నికల సంస్కరణలకు దారితీసిన ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు చేపట్టారని తెలిపారు. దీనికి భయపడిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఢిల్లీ నగరంలో వర్చువల్ కర్ఫ్యూ విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, ఇతర రవాణా మార్గాలను నిలిపివేయడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీనియర్ నాయకురాలు బృందా కారత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, ఎం.వి. గోవిందన్, విజయరాఘవన్, విజు కృష్ణ, అరుణ్ కుమార్, మరియం దావలే, పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్ తదితరులను జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అతిగా ప్రవర్తించి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విస్తృత ప్రజా నిరసనలకు



వణికిపోతోందని ఈ చర్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి అణచివేత చర్యలు ప్రజలను వీధుల్లోకి రాకుండా, పోరాటాలు చేయకుండా ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దాని భయాన్ని, ప్రజాస్వామ్య పాలనను నిర్వహించడంలో దాని అసమర్థతను బయటపెడుతోంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని , ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ఈ అణచివేత చర్యలు అడ్డంకి కాలేవని వారు తెలిపారు. మోడీ ఆనాడు ఇట్లర్ లెక్క ప్రవర్తిస్తున్నాడని, మరోమారు ఎమర్జెన్సీని ప్రవేశపెడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, జ్ఞానేశ్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని, సర్ ప్రక్రియను ఆపివేయాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని నర్సింహా, అనురాధ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ , దయ్యాల నరసింహ, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, బుర్ర అనిల్, ఎండి సలీం, గొరిగ సోములు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పొర్లగడ్డ తండా నుంచి ఫిన్లాండ్ వరకు!

గిరిజన ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంకు అరుదైన గౌరవం

కష్టమే పెట్టుబడిగా పట్టుదలే మార్గంగా..

అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనకు ఎంపిక



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- కష్టపడి పనిచేస్తూ, పట్టుదలతో లక్ష్యాన్ని సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపిస్తున్నారు పొర్లగడ్డ తండాకు చెందిన గిరిజన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త ఉదావత్ లచ్చిరాం. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి తన కృషి, అంకితభావం, ఆత్మవిశ్వాసంతో అంచెలంచెలుగా ఎదుగుతూ ఫిన్లాండ్ విదేశీ విద్యా అధ్యయన పర్యటనకు ఎంపిక కావడం విశేషం.దతెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 31 వరకు ఫిన్లాండ్‌లో నిర్వహించనున్న విద్యా అధ్యయన పర్యటనకు ఎంపికైన రాష్ట్ర బృందంలో ఉదావత్ లచ్చిరాం చోటు దక్కించుకున్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఆధ్వర్యంలోని ఎంపిక ప్రక్రియలో ఆయనకు ఈ అవకాశం లభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, నాణ్యమైన విద్య అందించడం, వినూత్న బోధనా పద్ధతుల అమలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఆయన చేస్తున్న కృషికి ఈ ఎంపిక గుర్తింపుగా నిలిచింది. ప్రస్తుతం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న లచ్చిరాం, విద్యారంగంతో పాటు సామాజిక సేవలోనూ చురుకుగా వ్యవహరిస్తున్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన పరిస్థితులను అనుభవాలుగా మలుచుకుంటూ, నిరంతర శ్రమతో ముందుకు సాగిన ఆయన ప్రస్థానం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతో పనిచేస్తూ, తన ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం. పొర్లగడ్డ తండా నుంచి ఫిన్లాండ్ వరకు సాగిన ఆయన ప్రస్థానం కష్టపడే తత్వానికి, పట్టుదలకు, సేవాభావానికి నిదర్శనం. లక్ష్యం పట్ల అంకితభావంతో నిరంతరం శ్రమిస్తే ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆయన ప్రయాణం చాటిచెబుతోంది. ఆయన సాధించిన ఈ గుర్తింపు గిరిజన సమాజానికి గర్వకారణంగా, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.దఉదావత్ లచ్చిరాం ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు ఎంపిక కావడం పట్ల బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణపురం నాయకులు మధు నాయక్, మోహన్ నాయక్, సురేష్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# సల్మాన్ ఖాన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..!!

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- క్రీడాకారులు, యువతతో సందడిగా మారిన క్రీడా ప్రాంగణం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ సల్మాన్ ఖాన్ స్మారకార్థం నిర్వహిస్తున్న దసరా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. మహాదేవపూర్ ప్రభుత్వ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టోర్నమెంట్ ప్రారంభంతో క్రీడా ప్రాంగణంలో సందడి నెలకొంది. స్వర్గీయ సల్మాన్ ఖాన్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడనుంది. దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు..**

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల నాయకులు పెండ్యాల మనోహర్, కేదారి గీత, ప్రకాష్, తడ్కల రమేష్, సాజిద్ అలీ, పోత వెంకటస్వామి, సుంకె మధు, వెన్నంపల్లి మహేష్, కూరతోట రాకేష్, చాగర్ల రాజు, లింగాల రామయ్య, రెవెల్లి రాజశేఖర్, దుర్గం పోచం, అన్నమనేని అరుణ, చిలుక సునీత, మమత, స్వప్న, చంద్రకళ, ఒడేటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు పేట లత, ప్రభాకర్, వార్డు సభ్యురాలు లావణ్యతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు హాజరయ్యారు.

# హెచ్‌సీయూ, మియాపూర్-1 డిపోల్లో ఏఐటీయూసీ కూటమికి ఘన విజయం...



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్‌సీయూ, మియాపూర్-1 బస్ డిపోల్లో ఏఐటీయూసీ కూటమి ఘన విజయం సాధించింది. హెచ్‌సీయూ డిపోలో అధ్యక్షుడిగా లక్ష్మణ్, జనరల్ సెక్రటరీగా లార్య నాయక్, మియాపూర్-1 డిపోలో అధ్యక్షుడిగా రాఘవేందర్, సెక్రటరీగా భాషా గౌడ్ అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ, శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే. చందు యాదవ్ లు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం కార్మిక ఐక్యతకు నిదర్శనమన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఆర్టీసీ విలీనం, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, శ్రీనివాస్, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ లో అంబరమంటిన బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న నాంపల్లి గాంధీజీ చిన్నారులు

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

క్రైమ్ మిర్రర్,నాంపల్లి:ముందస్తు బతుకమ్మ సంబరాలను నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో శుక్రవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీదేవికి పూలమాలలు వేసి, పూజలు చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ... బంధాలు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ.... ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. గౌరీ మాత వేషధారణలో ఉన్న చిన్నారులు ఎంతగానో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కార్యకర్త కూతురి ఎంబిబిఎస్ ఫీజు రూ.1,20,000 అందజేత

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం , ఆయన కుమార్తె సాద్విక ఎంబిబిఎస్ చదువు ఖర్చు మొత్తం తానే భరిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు సాద్విక మొదటి సంవత్సర ఎంబిబిఎస్ ఫీజు రూ.1,20,000 ను ఆమె చేతికి అందించారు. మిగిలిన 4 సంవత్సరాల ఫీజు కూడా తానే కడతానని హామీ ఇచ్చారు. అనంతరం తన కూతురు కూడా ఎంబిబిఎస్ చదువుతోందని, చదువులో ఏదైనా సందేహం ఉన్నా, ఏ సహాయం కావాలన్నా తన కూతురు విన్నుత్న ను సంప్రదించాలని చెబుతూ, తన కూతురు విన్నుత్నను సాద్వికకు పరిచయం చేశారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గొప్ప మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్ గారు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ వ్యాప్త మహిళలతో భారీ బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయండి

**నాంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులందరు అక్టోబర్ 11 ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నియోజకవర్గ వ్యాప్త మహిళలతో భారీ బతుకమ్మ వేడుకలు నిర్వహించే కార్యక్రమానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరవుతారు. నియోజకవర్గం స్థాయిలో మునుగోడు లో జరిగే బతుకమ్మ వేడుకలకు నాంపల్లి మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అభిమానులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి కోరారు.

## డిండి కి నేరుగా శ్రీశైలం నుండి నీళ్ళు తీసుకురావడం సాధ్యమా

**పాలమూరు జిల్లా నేతల వ్యాఖ్యలు సరైనవి కావు**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యా యాదవ్**



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల రిజర్వాయర్ నుండి కాకుండా నేరుగా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి నీళ్ళు తీసుకోవడం సాధ్యమ అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలు ఐలయ్య యాదవ్ ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఎద్దుల రిజర్వాయర్ నుండి నీళ్ల తీసుకుపోవద్దని డిండి ప్రాజెక్టుని రద్దు చేయాలని పాలమూరుకు చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకుల వ్యాఖ్యలను ఐలయ్య యాదవ్ ఖండించారు. గత ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు ప్రారంభించారు కానీ నీళ్ళు ఎక్కడి నుంచి తీసుకురావాలో నిర్ణయం చేయలేద నీ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏదుల రిజర్వాయర్ నుండి డిండి ప్రాజెక్టకు నీటిని తరలించాలని క్యాబినెట్లో తీర్మానం చేసి అందుకు అవసరమైన పద్దెనిమిది వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్ ఖరారు చేసి పనులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఇప్పుడు శ్రీశైలం నుండి నేరుగా నీళ్ల తీసుకుపోవాలని కొందరు ప్రాజెక్టును రద్దు చేయాలని మరికొందరు మాట్లాడడం రాద్ధాంతం చేయడం న్యాయం కాదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకి 90 టీఎంసీలుపి పోగా మిగిలిన 30 టీఎంసీలు డిండి ఎత్తిపోతల పథకంలోని రిజర్వాయర్లకు తీసుకునే హక్కు మాకు ఉందని అన్నారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న తాగడానికి వ్యవసాయానికి సాగు కు నీరు లేక అత్యధికంగా ఫ్లోరిన్ సమస్యతో సంవత్సరాల తరబడి బాధ పడుతున్నా విషయం ప్రపంచానికి తెలియనిది కాదన్నారు.అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంత ప్రజలకు తాగడానికి పంటలకు నీళ్ల తీసుకపోవద్దు అనడం సరికాదని న్యాయమా అని ప్రశ్నించారు.డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నేరుగా శ్రీశైలం నుంచి .. నార్లాపూర్ రిజర్వాయర్ నుండి నీళ్లు తేవడం సాధ్యం కాదని ఇంజనీర్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని 10 నుంచి 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని ఇప్పుడు సాధ్యం కాదని అభిప్రాయంతో ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎదుల రిజర్వాయర్ నుండే డిండి ప్రాజెక్టుకు నీటిని తీసుకురావాలని ప్రారంభించిన పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సిద్దాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**కూల్చివేతలు లేకుండా పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

**అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలి: జగ్గారెడ్డి, నిర్మల**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 10:** పట్టణంలోని సిద్దాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సిద్దాపూర్ రోడ్డును పరిశీలించి, ఆర్అండ్బీ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ, కల్వర్టుల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ ఈద్గా వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయిలో సిసి రోడ్డు నిర్మించేందుకు అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డిగ్రీ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు సరైన లెవల్స్‌తో పనులు చేపట్టి, వర్షపు నీరు, డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణం పేరుతో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పాన్‌షాపులు, పూల దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలతో పాటు ఇతర చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తనకు తెలియకుండా రోడ్డుపై ఉన్న దుకాణాలను తొలగించవద్దని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి 30, 40, 60 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు.రోడ్డు ప్రారంభం నుంచి చివరి వరకు వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైన్లు, అవసరమైన చోట్ల కల్వర్టులు నిర్మించాలని సూచించారు. సిద్దాపూర్ కూడలిలో ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని, మధ్యలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనువుగా సర్కిల్‌ను రూపొందించాలని తెలిపారు. రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిద్దాపూర్ రోడ్డు పనులకు సంబంధించి రూ.2 కోట్ల నిధులు మిగిలి ఉన్నాయని, మున్సిపాలిటీలో టీఎఫ్ఐడీసీకి చెందిన మరో రూ.5 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని సమీక్షలో ప్రస్తావించారు. కలెక్టర్‌తో సమావేశం అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణ, మండల పరిధిలోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ప్రతిరోజూ ఒక ప్రాంతంలో పర్యటిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. త్వరలో ఊబ చెరువును కూడా పరిశీలిస్తానని వెల్లడించారు.

## పదేళ్లయినా పలిమెలకు అందని పాలన!

**మండలం పలిమెలలో.. ప్రభుత్వ కార్యాలయాలు మహాదేవపూర్‌లోనా?**

**కార్యాలయాలను పలిమెలకు తరలించాలి.. ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ -- పలిమెల ప్రతినిధి । అక్టోబర్ 10 :** పదేళ్లు గడిచినా మారని పరిస్థితి.. ప్రజలకు తప్పని ప్రయాణ కష్టాలు! జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా, మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు మహాదేవపూర్‌లోనే కొనసాగుతున్నాయని ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలం ఏర్పడినప్పటికీ స్థానికంగా ప్రభుత్వ పాలన అందుబాటులోకి రాకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మౌర్య మాట్లాడుతూ.. మండలానికి సంబంధించిన పనుల కోసం పలిమెల ప్రజలు మహాదేవపూర్‌కు వెళ్లాల్సి రావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యంగా పేదలు, రైతులు, వృద్ధులు, మహిళలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ప్రయాణ ఖర్చులతో పాటు సమయం కూడా వృథా అవుతోందని తెలిపారు.

### మండలం ఏర్పడింది.. కానీ పాలన ప్రజలకు చేరిందా?

ప్రజలకు ప్రభుత్వ సేవలను స్థానికంగానే అందించాల్సిన అవసరం ఉందని కిరణ్ మౌర్య అన్నారు. మండలం ఏర్పడిన సమయంలో ప్రజల్లో ఎన్నో ఆశలు కలిగాయని, అయితే పదేళ్లు గడిచినా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు విషయంలో ఆశించిన మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా పలిమెల ప్రజల సమస్యకు పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి చిన్న పనికీ మహాదేవపూర్‌కు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగితే సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనను చేరువ చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం, కార్యాలయాల కోసం ప్రజలే దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తొలగించాలని కోరారు.



### అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి

ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పలిమెల మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలను పలిమెలలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పీక కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. ప్రజలకు స్థానికంగా ప్రభుత్వ సేవలు అందేలా కార్యాలయాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా కుల సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీర ఫుల్ సింగ్ నాయక్, కో-కన్వీనర్ రామగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోయగుబ్బ గ్రామంలో ఘనంగా మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ధ్యేయంగా బోయగుబ్బ గ్రామ పంచాయతీలో మూతపడిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం ప్రజాప్రతినిధులు ఘనంగా పునఃప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి, ఉపసర్పంచ్ బొమ్మగోని లింగస్వామి, మరియు స్థానిక వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.






# కేంద్ర ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ తొలగించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** సర్ పేరుతో కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ ఓట్ల తొలగింపు వెనక రాజకీయ కుట్ర దాగి ఉందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు సర్ ప్రక్రియ నిలిపివేయాలని ఎన్నికల అధికారి జానేష్ కుమార్ ని తొలగించాలని ప్రజల ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని రక్షణ రంగం రంగాలను తమ ఆధీనంలోకి తీసుకొని అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా ఓట్ల తొలగింపును రాజకీయాలకతీతంగా అడ్డుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ కట్ట దశరథ నాయకులు గోసుకొండ లింగయ్య ఈదులకంటి కైలాసం, గోస్కొండ మల్లేశం బొలుగురి ఎల్లయ్య, కట్కూరి లింగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి గోపగోని ఉదయ్,చిరంజీవి స్వామి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# హామ్‌స్టెక్ కళాశాలలో నేడు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ--2026....

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** హామ్‌స్టెక్ కాలేజ్ ఆఫ్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ పార్టీ--2026ను శనివారం ఘనంగా జరిగాయి . నార్సింగిలోని ది అడ్రస్ కన్వెన్షన్‌లో ఉదయం 10 గంటల నుంచి వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సంగీతం, వినోద కార్యక్రమాలతో పాటు విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విభిన్న సృజనాత్మక విద్యా విభాగాలకు చెందిన విద్యార్థులు పరస్పరం పరిచయాలు పెంచుకొని, కళాశాల జీవితాన్ని ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఈ వేడుక వేదిక కానుంది. విద్యార్థుల్లో సృజనాత్మకత, సహకారం, సమిష్టి భావనను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.




# అభ్యాస్ టెక్నో హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**

**అభ్యాస్ టెక్నో హైస్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండల కేంద్రంలో ఉన్న అభ్యాస్ టెక్నో హైస్కూల్ లో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుకల (ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు) నేపథ్యంలో, పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి ముందస్తుగానే ఈ సంబురాలను జరుపుకున్నారు. బాలికలు ఉపాధ్యాయినిలు ఆనందోత్సాహాలతో ముందస్తు బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ చుట్టూ నృత్యాలు కోలాటాలతో పాటలు పాడుతూ ఆనందంగా వేడుక చేసుకున్నారు. పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులు సేకరించిన వివిధ రకాల పూలను అందంగా బతుకమ్మల రూపంలో పేర్చి పాఠశాల డైరెక్టర్ వంగాల పుష్పలత రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, విద్యార్థినులు అందరూ కలిసి బతుకమ్మల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహకరమైన ఆనందోత్సవ వాతావరణంలో బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మనసుకు ఎంతో ఆహ్లాదాన్నిచ్చే పూవులను,తద్వారా ప్రకృతిని ఆరాధిస్తూ పూజించే ప్రత్యేక పండుగ బతుకమ్మ అని ఇది తెలంగాణకే సొంతమైన ప్రత్యేక పండుగనీ అన్నారు. తొమ్మిది రోజులు బతుకమ్మలను ఏ విధంగా నిర్వహిస్తారు ఒక్కొక్క రోజు బతుకమ్మకు గల పేర్లను వివరిస్తూ బతుకమ్మ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో బతుకమ్మను పేర్చిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంగాల పుష్పలత రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, , ఇంచార్జిలు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్యాల కనకదుర్గ అమ్మవారికి తొలి చీర సమర్పణ

**భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...**

**అమ్మవారికి గుడికి ఊరేగింపుగా చేనేత పట్టుచీర**

**కోలాటం, భజన పాటలతో...**

**వెల్లు విరిసిన ఆధ్యాత్మిక శోభ**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి స్థానిక భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు శనివారం చేనేత పట్టుచీరను సమర్పించారు. ఈ నెల 11 నుండి జరుగుచున్న దేవి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలి రోజు పసుపు, ఎరుపు రంగులో ఉన్న చేనేత పట్టుచీరతో అమ్మవారిని అలంకరించనున్నారు. ముందుగా పట్టణంలోని హనుమాన్ ఆలయంలో చీరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేనేత పట్టుచీర దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. అక్కడి నుండి వాహనంపై ఉంచిన వ్రతం పీటపై అమ్మవారి చిత్రపటాన్ని, చీరను కోలాటం ప్రదర్శనలతో ఊరేగింపు జరిపారు. ఉత్సాహంగా భక్తి పాటలు పాడుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చీర దాత చేపూరి శ్రీనివాస్, సంక్షేమ సంఘం చైర్మెన్ జెల్లా మనోహర్ చీరను అమ్మవారి గుడి చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మునిసిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు ను భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం సన్మానించారు. కౌన్సిలర్లు నాగిల్ల సుధాకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, శివాలయ కమిటీ ఛైర్మెన్ రంగా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ మిర్యాల ప్రకాశ్, పద్మశాలి కుల పెద్దలు... జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, తడక మురళి, గంజి కనకయ్య, గంజి అంజయ్య, గంజి కృష్ణయ్య, కోట రాంబాబు, కస్తూరి కృష్ణమోహన్, రాపోలు లక్ష్మయ్య, చెరుపల్లి గోవర్ధన్, గంజి యాదగిరి, మిర్యాల రామాంజనేయులు, పిల్లలమర్రి కృష్ణ, గంజి తులసి, గుజ్జరి యాదగిరి, సంగిశెట్టి నరసింహ, వనం దశరథ, గంజి శ్రీనివాస్, గుజ్జరి వెంకన్న, గండూరి శ్రీనివాస్, తాటి సాయి వర్ధన్, తడక సాయి, మిర్యాల గణేష్, గంజి యాదగిరి, మిర్యాల గోవర్ధన్, రచ్చ దామోదర్, సూరేపల్లి సత్యనారాయణ, గుర్రం బిక్షపతి, సంగిశెట్టి మనోహర్, మిర్యాల యాదగిరి, పద్మశాలి మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ ఛైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, అమ్మవారి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కోలాటం ఆటలో పాలుపంచుకొని అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చారు. మొత్తానికి ఈ కార్యక్రమంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శిల్పారామం మహిళా సిబ్బంది రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి, సందర్శకులతో కలిసి బతుకమ్మ ఆట ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన శ్రీమతి పూర్ణిమ శిష్య బృందం భరతనాట్యం, శ్రీమతి సంధ్య రాణి కోసూరు శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. పుష్పాంజలి, సప్త మాతృకా స్వరూపం, నవదుర్గా రూపం, అష్టలక్ష్మీ స్తోత్రం, కృష్ణ లీలలు వంటి అంశాలను కళాకారులు శ్రీనిక, ఇషిత, రుత్విక, మనస్విని, అనిష్క, ఆద్య సర్వాణి, జోషిత, ప్రణవి, శ్రీహంసిని, సమన్విత, ప్రవీణ్, ప్రశాంత్, కల్యాణి ప్రదర్శించి మెప్పించారు.



# నేటి నుంచి దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- గ్రామాల మండపాల్లో ఏర్పాట్లు పూర్తి.ముస్తాబైన మండపాలు
- మూసిఒడ్డు సింగారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
- తొమ్మిది రోజుల పాటు మండపాల వద్ద నిత్య భజనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలు

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** నేటి నుంచి ప్రారంభమవుతున్న దేవి నవరాత్రుల ఉత్సవాలకు మండపాలను వివిధ గ్రామాలలో నిర్వాహకులు ప్రత్యేక అలంకరణతో అంగరంగవైభవంగా ముస్తాబు చేస్తున్నారు.. ఈ మేరకు పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలోని గణేష్ యూత్, నవభారత్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపాలు శోభాయమానంగా సిద్ధమవుతున్నాయి. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆగమనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.మండపాలను విద్యుత్ దీపాలు, రంగురంగుల పుష్పాలతో ముస్తాబు చేస్తున్నారు.






**సాంస్కృతిక కార్యక్రమాలు**

నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నవభారత్ యూత్, గణేష్ యూత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భజనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటల కోసం మండపాల వద్ద ప్రత్యేక వేదికలను సిద్ధం చేశారు. బతుకమ్మ పేర్చిన మహిళలకు బహుమతులు అందించాలని కమిటీ సభ్యులు తెలిపారు.

**ఆధ్యాత్మిక వాతావరణం**

గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అన్నదానాలు నిర్వహించేందుకు కమిటీలు ప్రణాళికలు సిద్ధం చేశాయి. గతంలో కంటే ఈ సారి ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు అంటున్నారు.దీనితో గ్రామంతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది.

**నవరాత్రుల్లో అమ్మవారి అలంకారాలు**

అమ్మవారిని ఈనెల11 న బాలా త్రిపుర సుందరి దేవి, 12 న గాయత్రీ దేవి, 13 న అన్నపూర్ణాదేవి, 14న మహా చండీ దేవి, 15న లలిత త్రిపుర సుందరి దేవి, 16న సరస్వతి దేవి, 17న శ్రీ మహాలక్ష్మి, 18న దుర్గా దేవి, 19న మహిషాసుర మర్దిని, 20న రాజరాజేశ్వరి దేవిగా అలంకరణలు, మండపాల ప్రాంగణంలో బతుకమ్మ పోటీలు , 18న సద్దుల బతుకమ్మను నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లను చేస్తున్నారు.అదే రోజు సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర ఉంటుంది.

## హనుమాన్పల్లిలో ఆధ్యాత్మిక శోభ.. వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల్లో ఐక్యత, ప్రశాంతత: జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల పరిధిలోని హనుమాన్పల్లి గ్రామపంచాయతీలో కొలువుదీరిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ స్వామి క్షేత్రం శనివారం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రతి నెల రెండో శనివారం నిర్వహించే స్వామివారి ప్రత్యేక రథోత్సవం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం స్థానిక సర్పంచ్ శీను నాయక్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు..సర్పంచ్ శీను నాయక్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..ఆలయానికి చేరుకున్న అతిథులకు సర్పంచ్ శీను నాయక్, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో పాల్గొని మంగళహారతులు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆంజనేయ స్వామి నామస్మరణతో మారుమోగింది. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

**ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఐక్యత పెంపొందుతుంది...**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. హనుమాన్పల్లి గ్రామంలో ప్రతి నెల క్రమం తప్పకుండా, భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావం పెరగడంతో పాటు పరస్పర ఐక్యత, సోదరభావం బలపడతాయని పేర్కొన్నారు.



ఆంజనేయ స్వామివారి కృపతో కడ్తాల్ మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తన ఆధ్వర్యంలోని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హనుమాన్పల్లి గ్రామంలో జరిగే సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు.

**పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల హాజరు...**

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీలా లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచులు నరసింహ గౌడ్, మహేష్, కల్వకుర్తి కౌన్సిలర్ రాము నాయక్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, పోతుగంటి శంకర్, చందు నాయక్, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, ప్రశాంత్, దేవుల జగన్ గౌడ్, పద్మరాజు గౌడ్, రేణుక, శివ నాయక్, శాంతి, కిషన్, కృష్ణయ్య, శ్రీరాములు, నరసింహ గౌడ్, మహేష్, రామకృష్ణ, వెంకటేష్ తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## న్యూ లిల్లీ మోడల్ పాఠశాలలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో గౌతమ్ నగర్, మిర్జాల్ గూడ డివిజన్లో అన్ని ప్రాంతాలలో మహిళ లు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మరియు ప్రాంతాలలో సాంప్రదాయ బద్ధంగా మహిళలు బతుకమ్మ ఆడి పాటలు పాడారు. జ్యోతి నగర్ లోని న్యూ లీల్లీ మోడల్ పాఠశాలలో వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు ఆకట్టుకున్నాయి. బతుకమ్మ ఆడిన విద్యార్థులకు న్యూ లిల్లీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ సయ్యద్ బహుమతులు అందజేశారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం

ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి అక్టోబర్ 10 క్రైమ్ మిర్రర్:** శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా సమితి పెబ్బేరు ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్యను పురస్కరించుకుని నిర్వహించే అన్నదాన కార్యక్రమం శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కర్నాటి కృష్ణయ్య గౌడ్ - చంద్రమ్మ మనవడు కర్నాటి సాయి శరణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మత్స్య కళాశాల మరియు మహిళా హాస్టల్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి. బస్టాండ్ ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి. ముఖ్య అతిథులు ముత్తు గురుస్వామి. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బస్టాండ్ ప్రాంతానికి వచ్చే బాటసారులకు, నిరుపేదలకు మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పుట్టినరోజు వేడుకలను ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని దాతలను కొనియాడారు. ముత్తు గురుస్వామి మాట్లాడుతూ. అన్ని సేవలో అన్నదానమే గొప్ప కార్యక్రమం. అందులో భాగంగా అఖిలభారత అయ్యప్ప కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి అమావాస్యకు ఆసుపత్రి, బస్టాండు దగ్గర సమీపంలో ఏర్పాటు చేసినందుకు అయ్యప్ప సేవా సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఈశ్వర్, ఎల్లారెడ్డి,గౌని వేమారెడ్డి, , బసాల వెంకటేశ్వర్ రెడ్డి, పున్న శ్రీనివాసులు, కౌన్సిలర్లు మంగరాయి మన్యం, శివసాయి, షకీల్, వీరభోజచారి, కర్నాటి శ్రీనివాస్ గౌడ్.తిమ్మాపురం నారాయణ గురు స్వామి, కిషోర్, మధు, మద్రికుంట శ్రీనివాస్,వేణు, వడ్డే రమేష్, నారాయణ, మోహన్,చిన్న రాముడు, గొడుగు శాంతన్న, రాజు సాగర్, పండ్ల రాజు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మహాలయ అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ

## – రూ.82 వేల విలువైన దాణా పంపిణీ చేసిన స్తంభాద్రి సేవా సమితి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ :** పితృపక్షంలో వచ్చే విశేషమైన మహాలయ / పోలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గో దాణా వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, ఛాంబర్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, గోభక్తులు, మిత్రులు మరియు సేవా సమితి సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం రూ.82,000/– విలువ చేసే తవుడు, చున్నీ, బెల్లం, పచ్చిగడ్డి, కూరగాయలు, ఆకుకూరలను వివిధ గోశాలలకు దాతల తరపున అందజేశారు. గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాలకు – రూ.68,000/– విలువైన దాణా

**టేకులపల్లి గోశాలకు - రూ.11,000/- విలువైన దాణా**

3వ పట్టణంలోని వివిధ గోశాలలకు – రూ.3,000/– విలువైన పచ్చిగడ్డి ఈ సందర్భంగా గోశాలల నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విశేష అమావాస్య రోజున గోదాణాకు ధన, వస్తు రూపేణా సహకరించిన దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ముక్కోటి దేవతల నిలయమైన, నడిచే ప్రత్యక్ష దైవమైన శ్రీ గోమాతల అనుగ్రహం, ఆశీస్సులు కలగాలని ఆకాంక్షిస్తూ గోపూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్తంభాద్రి సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, వంగవీటి నవీన్, సుంకర ఎల్లారావు, పెనుగొండ సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, పల్లా సూరిబాబు, కురువెళ్ళ వెంకటేశ్వర్లు, శేరి శ్రీనివాసరెడ్డి, ఇద్దెగాని నాగేశ్వరావు, మోత్కూరి రవి, కటకం భాస్కర్ రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, మలిశెట్టి లక్షణ్ బాబు, వంగవీటి శ్రీనివాసరావు లతో పాటు పలువురు మహిళలు, ప్రముఖులు, దాతలు, గోశాలల బాధ్యులు శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, శ్రీ ఓం నారాయణ, కేసా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి  పరామర్శ..



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను  ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి, బోదునంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిప్పల శేఖర్ తండ్రి చెన్నయ్య, వేములనర్వ గ్రామ మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్ తండ్రి రామయ్య,వేములనర్వ గ్రామానికి చెందిన మెల్గిరి నారాయణ, కొనాయిపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యుడు అంజయ్య గౌడ్,సంతాపూర్ గ్రామానికి చెందిన జంఘీర్, సుందరాపూర్ గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు మృతి చెందడంతో వారి కుటుంబాలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి, సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్,లింగందాన సర్పంచ్ నాగిల్ల వెంకట్, పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, సుందరాపూర్ సర్పంచ్ భారతి రవీందర్, తొమ్మిదిరేకుల కంటెస్టెడ్ సర్పంచ్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, యారం శేఖర్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు శివ యాదవ్, రాజు నాయక్, సహదేవ్, మన్మధ రెడ్డి, నాగరాజు, జగన్ రెడ్డి,మల్లేష్,మురళి, కృష్ణ, సూరమోని శంకర్, ప్రవీణ్ కుమార్,చిన్న రాథోడ్, మాణిగౌడ్, అబి శ్రీను,సినయ్య,అబ్బీ రవి, అనిల్ రాజు, యాదగిరి, శ్రీనివాస్, విజయ్ ముదిరాజ్, రాంచెంద్రయ్య, శశి, కుమ్మరి శేఖర్, కాడాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సెలక్షన్స్ లో ప్రతిభ చాటిన"అక్షయ"



**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** అక్షయ మరోసారి 600 మీటర్ల పరుగు పందెంలో తన ప్రతిభను చాటింది.శనివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ 600 మీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాన్ని సాధించింది. అక్షయ రాజేంద్రనగర్ బ్రాంచ్ (టిఎస్ఎంజెపిటి) మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాలమాకులలో పదవ తరగతి చదువుతున్నది. చదువుతో పాటు క్రీడలలో రాణిస్తూ తన సత్తా చాటుతుంది.ఇటీవల జరిగిన ఎస్జిఎఫ్ క్రీడలలో,ఇప్పుడు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్  జూనియర్ అథ్లెటిక్స్ క్రీడలలో కూడా రాణించి ద్వితీయ స్థానం సాధించింది.అక్షయ సాధిస్తున్న విజయాల పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ జి అనిత, ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి శుభాభినందనలు తెలిపారు.



# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి అక్టోబర్ 10 క్రైమ్ మిర్రర్:** శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా సమితి పెబ్బేరు ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్యను పురస్కరించుకుని నిర్వహించే అన్నదాన కార్యక్రమం శనివారం  అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కర్నాటి కృష్ణయ్య గౌడ్ – చంద్రమ్మ మనవడు కర్నాటి సాయి శరణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మత్స్య కళాశాల మరియు మహిళా హాస్టల్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి. బస్టాండ్  ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమానికి. ముఖ్య అతిథులు ముత్తు గురుస్వామి. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బస్టాండ్ ప్రాంతానికి వచ్చే బాటసారులకు, నిరుపేదలకు మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పుట్టినరోజు వేడుకలను ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని దాతలను కొనియాడారు. ముత్తు గురుస్వామి మాట్లాడుతూ. అన్ని సేవలో అన్నదానమే గొప్ప కార్యక్రమం. అందులో భాగంగా అఖిలభారత అయ్యప్ప కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి అమావాస్యకు ఆసుపత్రి, బస్టాండు దగ్గర సమీపంలో ఏర్పాటు చేసినందుకు అయ్యప్ప సేవా సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఈశ్వర్, ఎల్లారెడ్డి,గౌని వేమారెడ్డి, , బసాల వెంకటేశ్వర్ రెడ్డి, పున్న శ్రీనివాసులు, కౌన్సిలర్లు  మంగరాయి మన్యం, శంకర్ నాయుడు. శివసాయి, షకీల్, వీరభోజచారి, కర్నాటి శ్రీనివాస్ గౌడ్.తిమ్మాపురం నారాయణ గురు స్వామి, కిషోర్, మధు, మోతే రాములు .మద్రికుంట శ్రీనివాస్,వేణు, వడ్డే రమేష్, నారాయణ,  మోహన్,చిన్న రాముడు, గొడుగు శాంతన్న. రాజు సాగర్, పండ్ల రాజు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మునుగోడులో బారి బతుకమ్మతో మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ (అక్టోబర్ 10) :** మునుగోడులో బతుకమ్మ వేడుకల్లో మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు బారి బతుకమ్మను పేర్చారు.కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేయ దేవాలయంలో జరిగిన వేడుకల్లో బారీ బతుకమ్మ ఆకట్టుకుంది.గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.